# నేటి గదర్

జర్నలిజం ఎప్పటికీ పరిపాలిస్తుంది






సంప్రదించండి 95819 05907



సంపుటి : 01 సంచిక : 77 ఆదివారం 03 ఆగస్టు పేజీలు 04 వెల 2 రూ

పబ్లిషర్స్ : హైదరాబాద్, రంగారెడ్డి, నిజామాబాద్, గుంటూరు, విశాఖపట్నం , విజయవాడ, కర్నూల్,


## షికోహ్‌పూర్ భూ ఒప్పందం కేసు..

## రాబర్ట్ వాద్రాకు ఢిల్లీ కోర్టు నోటీసు



షికోహ్‌పూర్ భూ ఒప్పందం కేసు.. రాబర్ట్ వాద్రాకు ఢిల్లీ కోర్టు నోటీసుఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ భర్త, ప్రముఖ వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాకు షికోహ్‌పూర్ భూ ఒప్పందం కేసులో నోటీసు జారీ చేసింది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను కోర్టు ఆగస్టు 2, 2025న విచారణకు స్వీకరించింది. గురుగ్రామ్‌లోని షికోహ్‌పూర్ గ్రామంలో 3.53 ఎకరాల భూమిని మోసపూరితంగా కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో వాద్రాతో పాటు మొత్తం 11 మంది వ్యక్తులకు నోటీసులు జారీ అయ్యాయి, తదుపరి విచారణ ఆగస్టు 28న జరుగనుంది. ఈ కేసు 2008లో గురుగ్రామ్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్‌కు సంబంధించింది. వాద్రా యాజమాన్యంలోని స్కైలైట్




ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం వారణాసిలో జరిగిన భారీ సభలో పాకిస్తాన్?పై సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్‌పై దాడి చేసే వారు పాతాళ లోకంలో దాక్కున్నా కూడా వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు.

ప్రధాని నరేంద్ర మోదీ శనివారం తన పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసి(%ూవీ వీశీంఱ ఖుతీఖుఖుంఱ%)లో జరిగిన భారీ సభలో పాకిస్తాన్‌కు గట్టి హెచ్చరిక జారీ చేశారు. మహాదేవుడికి అనేక రూపాలు ఉన్నాయి. ఒకటి కల్యాణం కోసం, మరొకటి రుద్ర రూపం. ఉగ్రవాదం, అన్యాయం జరిగినప్పుడు మహాదేవుడు రుద్ర రూపం ధరిస్తాడు. ఆపరేషన్ సింధూర్ సమయంలో ప్రపంచం భారత్ ఈ రూపాన్ని చూసింది. భారత్‌పై దాడి చేసే వారిని పాతాళ లోకంలో ఉన్నా వదిలేది లేదని మోదీ అన్నారు. పాకిస్తాన్ మరో ఉగ్ర దాడికి పాల్పడితే, ఈసారి మేడ్ ఇన్ ఇండియా ఆయుధాలతో సమాధానం ఇస్తామని హెచ్చరించారు. ఆపరేషన్ సింధూర్ విజయాన్ని ప్రశ్నించిన విపక్షాలపై మోదీ విరుచుకుపడ్డారు. కొందరు మన దేశంలోనే ఈ విజయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. కాంగ్రెస్, దాని బృందం పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడం చూసి కలత చెందుతున్నారు. మీకు ఆపరేషన్ సింధూర్ గురించి గర్వంగా లేదా? మన డ్రోన్లు, మిసైళ్లు ఎంత ఖచ్చితంగా ఉగ్ర స్థావరాలను నాశనం చేశాయో చూశారా? పాకిస్తాన్ వైమానిక స్థావరాలు ఇప్పటికీ

# బీజేపీకి 150 సీట్లు దాటకుండా చూస్తాం సీఎం రేవంత్

రాహుల్ గాంధీ కోరుకుంటే 2009లోనే ప్రధాని అయ్యేవారని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం ఢిల్లీలో ఏఐసీసీ లీగల్ సెల్ సదస్సులో మ్షాట్లాడారు. 'కార్యకర్తగా రాహుల్ ప్రజల కోసం పని చేశారు. మరోవైపు నరేంద్ర మోదీ 25 ఏళ్లుగా కుర్చీ వదలడంలేదు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మోదీకి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పోరాడతారు. బీజేపీకి 150 సీట్లు దాటకుండా చూస్తాం' అని అన్నారు.



## రేవంత్ ఎక్కే ఫ్లైట్ దిగే ఫ్లైట్‌తో

### అర్ధ శతకం పూర్తి: జగదీశ్ రెడ్డి

రేవంత్ రెడ్డి ఎక్కే ఫ్లైట్ దిగే ఫ్లైట్‌తో అర్థ శతకం పూర్తి అయిందని.. ఢిల్లీ నుంచి రాష్ట్రానికి 50 పైసలు తేలేదని %దీ=ా% నేత జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్ నిర్వహించి మాట్లాడారు. 'ఇప్పటివరకు రేవంత్ ప్రభుత్వం రూ.5 లక్షల కోట్లు ఖర్చుచేసింది. ఇందులో రూ.2 లక్షల కోట్ల అప్పు ఉంది. దాదాపు రూ.50 వేల కోట్లు ఢిల్లీకి మూటలు సమర్పించారని మోదీ గతంలో అన్నారు. కేసీఆర్ పదేళ్లలో 10 సార్లు మాత్రమే ఢిల్లీకి వెళ్లారు' అని చెప్పారు.



### అమరావతిలో బసవతారకం

## క్యాన్సర్ ఆసుపత్రికి త్వరలో భూమిపూజ: బాలకృష్ణ



ముఖ్యమంత్రి చంద్రబాబు భూమి పూజ చేస్తారని వెల్లడి ఏర్పాట్లను పరిశీలించిన బాలకృష్ణ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు 21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఈ నెల 13న బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమిపూజ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బాలకృష్ణ, ఆయన సన్నిహితులు గాంధీ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు శనివారం పరిశీలించారు.

# ఆగస్టు 15 నుంచి స్త్రీశక్తి పథకం అమలు: చంద్రబాబు

ఈ నెల 15 నుంచి స్త్రీశక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తామని సీఎం చంద్రబాబు అన్నారు. శనివారం ప్రకాశం జిల్లా వీరాయపాలెంలో ఆయన మాట్లాడుతూ.. 'స్త్రీశక్తి పథకం ద్వారా రాష్ట్రంలో మహిళలు ఉచితంగా ప్రయాణించవచ్చు. దీంతో దాదాపు 2.62 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందుతారు. అన్నదాత సుఖీభవ కింద కేంద్రం ఇచ్చే డబ్బులతో కలిపి రూ.7 వేలు రైతుల ఖాతాలో వేశాం. ఎన్ని కష్టాలున్నా అవి నా వరకే పరిమితం' అని అన్నారు.



నేటి గదర్ NEWS DAILY



# పాతాళంలో దాక్కున్నా వదలం: పాక్‌కు ప్రధాని మోదీ తీవ్ర హెచ్చరిక

పాతాళ లోకంలో దాక్కున్నా ఉగ్రవాదులను వదలం అవసరమైతే భారత్ కాళభైరవుడిలా మారుతుందని స్పష్టీకరణ 'ఆపరేషన్ సిందూర్' విజయవంతమైందని వెల్లడి పహల్గామ్ దాడికి ప్రతీకారం తీర్చుకున్నామని వెల్లడి

భారత్‌పై దాడి చేసే ఉగ్రవాదులు పాతాళ లోకంలో దాక్కున్నా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని ప్రధాని నరేంద్ర మోదీ పాకిస్థాన్‌కు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఉగ్రవాదాన్ని, అన్యాయాన్ని అణచివేసేందుకు అవసరమైతే భారత్ 'కాళభైరవుడి' రూపం దాలుస్తుందని స్పష్టం చేశారు. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో ప్రపంచం భారతదేశ రుద్ర రూపాన్ని చూసిందని ఆయన వ్యాఖ్యానించారు. శనివారం తన పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసిలో ఏర్పాటు చేసిన భారీ సభలో ప్రధాని మోదీ ప్రసంగించారు. ఏప్రిల్ 22న జరిగిన పహల్గామ్ ఉగ్రదాడిని గుర్తుచేసుకుంటూ, ఆ దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రతీకారం తీర్చుకుంటానని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నానని తెలిపారు. మహాదేవుని ఆశీస్సులతో 'ఆపరేషన్ సిందూర్' విజయం సాధించిందని, ఈ విజయాన్ని కాశీ విశ్వనాథుని పాదాల చెంత సమర్పిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా విపక్షాలపై ప్రధాని తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. "'ఆపరేషన్ సిందూర్' విజయాన్ని దేశంలోని కొందరు జీర్ణించుకోలేకపోతున్నారు. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద శిబిరాలను భారత్ ధ్వంసం చేయడం చూసి కాంగ్రెస్, సమాజ్‌వాదీ పార్టీలు కన్నీళ్లు పెట్టుకుంటున్నాయి. మన సైనికుల విజయాన్ని వారు ఓర్వలేకపోతున్నారు" అని ఆరోపించారు. ఉగ్రవాదులను ఏరివేయడానికి ఫలానా రోజు ఎందుకు ఎంచుకున్నారని ప్రశ్నించడం మన సైన్యాన్ని, అమరవీరులను అవమానించడమేనని మోదీ పేర్కొన్నారు. ఈ ఆపరేషన్‌లో 'మేడ్ ఇన్ ఇండియా' ఆయుధాల శక్తిని ప్రపంచం చూసిందని మోదీ అన్నారు. ముఖ్యంగా బ్రహ్మోస్ క్షిపణుల కారణంగా పాకిస్థాన్ నిద్రలేని రాత్రులు గడుపుతోందని తెలిపారు. త్వరలో ఈ క్షిపణులను ఉత్తరప్రదేశ్‌లోనే తయారు చేయనున్నట్లు ప్రకటించారు. భవిష్యత్తులో పాకిస్థాన్ మరోసారి దుస్సాహసానికి పాల్పడితే, యూపీలో తయారైన క్షిపణులే ఉగ్ర స్థావరాలకు సమాధానం చెబుతాయని హెచ్చరించారు. ఇది కొత్త భారత్ అని, మహాదేవుణ్ణి పూజించే ఈ దేశం, అవసరమైనప్పుడు కాళభైరవుడిగా మారడానికి వెనుకాడదని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# అమరావతిలో బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి త్వరలో భూమిపూజ: బాలకృష్ణ

ముఖ్యమంత్రి చంద్రబాబు భూమి పూజ చేస్తారని వెల్లడి ఏర్పాట్లను పరిశీలించిన బాలకృష్ణ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు 21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మాణం ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో ఈ నెల 13న బసవతారకం క్యాన్సర్ ఆసుపత్రికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భూమిపూజ చేయనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బాలకృష్ణ, ఆయన సన్నిహితులు గాంధీ, సిద్ధాంతి నాగమల్లేశ్వరరావు శనివారం పరిశీలించారు. ఆసుపత్రి నిర్మాణ ప్రణాళికలను సీఆర్డీఏ అదనపు కమిషనర్ ప్రవీణ్ బాలకృష్ణకు వివరించారు. మొత్తం 21 ఎకరాల విస్తీర్ణంలో క్యాన్సర్ ఆసుపత్రి నిర్మిస్తున్నట్లు బాలకృష్ణ వెల్లడించారు. మూడు దశల్లో ఆసుపత్రి నిర్మాణం ఉంటుందని ఆయన తెలిపారు. జాతీయ అవార్డు రావడంపై సంతోషం మహిళా సాధికారత ఆధారంగా తీసిన భగవంత్ కేసరి చిత్రానికి జాతీయ అవార్డు రావడంపై బాలకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఇకపై తాను తీయబోయే సినిమాలలో సమాజానికి సంబంధించిన మంచి సందేశాలు ఉంటాయని తెలిపారు. హిందూపురం నియోజకవర్గంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నట్లు చెప్పారు. పరిశ్రమలు, అంతర్రాష్ట్ర రహదారుల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.

# షికోహ్‌పూర్ భూ ఒప్పందం కేసు.. రాబర్ట్ వాద్రాకు ఢిల్లీ కోర్టు నోటీసు

ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ భర్త, ప్రముఖ వ్యాపారవేత్త రాబర్ట్ వాద్రాకు షికోహ్‌పూర్ భూ ఒప్పందం కేసులో నోటీసు జారీ చేసింది. ఈ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను కోర్టు ఆగస్టు 2, 2025న విచారణకు స్వీకరించింది. గురుగ్రామ్‌లోని షికోహ్‌పూర్ గ్రామంలో 3.53 ఎకరాల భూమిని మోసపూరితంగా కొనుగోలు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ కేసులో వాద్రాతో పాటు మొత్తం 11 మంది వ్యక్తులకు నోటీసులు జారీ అయ్యాయి, తదుపరి విచారణ ఆగస్టు 28న జరుగనుంది.

ఈ కేసు 2008లో గురుగ్రామ్ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్‌కు సంబంధించింది. వాద్రా యాజమాన్యంలోని స్కైలైట్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్, ఒంకరేశ్వర్ ప్రాపర్టీస్ నుండి 7.5 కోట్ల రూపాయలకు భూమిని కొనుగోలు చేసిందని, అయితే ఈ లావాదేవీలో తప్పుడు ప్రకటనలు ఉన్నాయని ఆరోపణలు వచ్చాయి. 2012లో ఈ భూమిని డీఎల్‌ఎఫ్ సంస్థకు 58 కోట్ల రూపాయలకు విక్రయించారు, ఇది లావాదేవీలో అక్రమాలపై సందేహాలను రేకెత్తించింది. ఈడీ దర్యాప్తులో వాద్రా నియంత్రణలోని బహుళ కంపెనీల ద్వారా నేరం ఆదాయం పంపిణీ చేయబడినట్లు వెల్లడైంది.

ఈ కేసు 2012లో అప్పటి హర్యానా ల్యాండ్ కన్సాలిడేషన్ డైరెక్టర్ జనరల్ అశోక్ ఖేమ్కా ఈ లావాదేవీని రద్దు చేయడంతో వెలుగులోకి వచ్చింది. రాష్ట్ర నిబంధనలను ఉల్లంఘించినట్లు ఆయన పేర్కొన్నారు, దీనితో ఈ వ్యవహారం రాజకీయంగా కూడా వివాదాస్పదమైంది. ఈడీ ఇప్పటికే వాద్రా మరియు అతని సంస్థ స్కైలైట్ హాస్పిటాలిటీకి సంబంధించిన 43 ఆస్తులను, సుమారు 37.64 కోట్ల రూపాయల విలువైనవి, జప్తు చేసింది. ఈ ఆస్తులు నేరం ఆదాయంతో కొనుగోలు చేయబడినవని ఈడీ ఆరోపిస్తోంది. రాబర్ట్ వాద్రా ఈ ఆరోపణలను ఖండించారు, ఈ కేసు తనపై మరియు తన కుటుంబంపై రాజకీయ కక్ష సాధింపుగా అభివర్ణించారు. తాను ఎల్లప్పుడూ చట్టాన్ని గౌరవిస్తూ, దర్యాప్తు సంస్థలకు సహకరిస్తున్నానని, చివరికి నిజం బయటకు వస్తుందని వాద్రా పేర్కొన్నారు. ఈడీ మాత్రం ఈ కేసులో ఆధారాలు, ఆర్థిక లావాదేవీల ఆధారంగా ముందుకు సాగుతోంది. ఈ వ్యవహారం రాజకీయ, చట్టపరమైన వివాదాలను మరింత తీవ్రతరం చేసే అవకాశం ఉంది.

# పాతాళ లోకంలో దాగినా వదలబోం.. మళ్లీ దాడి చేస్తే మాత్రం..

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం వారణాసిలో జరిగిన భారీ సభలో పాకిస్తాన్?పై సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్‌పై దాడి చేసే వారు పాతాళ లోకంలో దాక్కున్నా కూడా వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు.

ప్రధాని నరేంద్ర మోదీ శనివారం తన పార్లమెంటరీ నియోజకవర్గమైన వారణాసి(%ూవీ వీశీంఱ ఖుతీఖుఖుంఱ%)లో జరిగిన భారీ సభలో పాకిస్తాన్‌కు గట్టి హెచ్చరిక జారీ చేశారు. మహాదేవుడికి అనేక రూపాలు ఉన్నాయి. ఒకటి కల్యాణం కోసం, మరొకటి రుద్ర రూపం. ఉగ్రవాదం, అన్యాయం జరిగినప్పుడు మహాదేవుడు రుద్ర రూపం ధరిస్తాడు. ఆపరేషన్ సింధూర్ సమయంలో ప్రపంచం భారత్ ఈ రూపాన్ని చూసింది. భారత్‌పై దాడి చేసే వారిని పాతాళ లోకంలో ఉన్నా వదిలేది లేదని మోదీ అన్నారు. పాకిస్తాన్ మరో ఉగ్ర దాడికి పాల్పడితే, ఈసారి మేడ్ ఇన్ ఇండియా ఆయుధాలతో సమాధానం ఇస్తామని హెచ్చరించారు. ఆపరేషన్ సింధూర్ విజయాన్ని ప్రశ్నించిన విపక్షాలపై మోదీ విరుచుకుపడ్డారు. కొందరు మన దేశంలోనే ఈ విజయాన్ని జీర్ణించుకోలేకపోతున్నారు. కాంగ్రెస్, దాని బృందం పాకిస్తాన్ ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేయడం చూసి కలత చెందుతున్నారు. మీకు ఆపరేషన్ సింధూర్ గురించి గర్వంగా లేదా? మన డ్రోన్లు, మిసైళ్లు ఎంత ఖచ్చితంగా ఉగ్ర స్థావరాలను నాశనం చేశాయో చూశారా? పాకిస్తాన్ వైమానిక స్థావరాలు ఇప్పటికీ ఐసీయూలో ఉన్నాయని ఎద్దేవా చేశారు. పాకిస్తాన్ వణుకుతోందిబ్రహ్మోస్ మిసైళ్ల వల్ల పాకిస్తాన్‌కు నిద్ర పట్టడం లేదు. ఈ క్రమంలో పాక్ మళ్లీ దాడులు చేయాలని చూస్తే, ఉత్తరప్రదేశ్‌లో తయారవుతున్న బ్రహ్మోస్ మిసైళ్లతో ఉగ్ర స్థావరాలను నేలమట్టం చేస్తామని మోదీ హెచ్చరించారు. లక్నోలో బ్రహ్మోస్ తయారీ యూనిట్ త్వరలో ప్రారంభం కానుంది. రక్షణ రంగంలో భారత్ స్వయం సమృద్ధిగా మారుతోందని, యూపీ డిఫెన్స్ కారిడార్‌లో పెద్ద పెద్ద కంపెనీలు పెట్టుబడి పెట్టడం ఇప్పటికే ప్రారంభించాయని ప్రధాని తెలిపారు.

ఉగ్రవాదులకు నాశనఈ సభను ఓం నమః పర్వతి పతయే, హర హర మహాదేవ్ అంటూ ప్రారంభించిన ప్రధాని, పహల్గామ్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను ఆశీర్వదించమని కాశీ విశ్వనాథుని ప్రార్థించారు. వారి సిందూరానికి ప్రతీకారం తీసుకుంటామని వాగ్దానం చేశాము. ఇప్పుడు ఆ వాగ్దానాన్ని ఆపరేషన్ సింధూర్ ద్వారా నెరవేర్చినట్లు చెప్పారు.

# భారత్‌కు భయపడ్డ ట్రంప్? ,,,,,? ఈ కవ్వింపు చర్యలను ఎలా చూడాలి?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. 2024 ఎన్నికల్లో గెలిచి పదవి చేపట్టింది మొదలు.. అనేక అనూహ్య నిర్ణయాలు తీసుకుంటూ అందరినీ బెంబేలెత్తిస్తున్నారు. మేక్ అమెరికా గ్రేట్ అగేన్- మాగా నినాదంతో.. ప్రపంచ దేశాలను వాణిజ్యం పేరుతో భయపెడుతున్నారు. సుంకాలు విధిస్తానంటూ తన దారికి తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు. అలాగే భారత్‌తో వ్యవహరించే ప్రయత్నం చేశారు. భారత్ తన దారికి రాకపోవడంతో.. టారిఫ్స్, పెనాల్టీలు విధిస్తానంటూ బుధవారం (జులై 30న) వాణిజ్య యుద్ధానికి తెరలేపారు! ఈ నేపథ్యంలో ట్రంప్ ఇలా ఎందుకు ప్రవర్తిస్తున్నారు? భారత్‌కు భయపడే ఇదంతా చేస్తున్నారా? ఈ చర్యలను ఎలా చూడాలి? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి.

ఈ ఏడాది ఏప్రిల్‌లో ట్రంప్ పలు దేశాలపై ప్రతీకార సుంకాలు ప్రకటించారు. భారత్‌పై 26 శాతం విధిస్తానని అప్పుడు చెప్పారు. ఆ తర్వాత టారిఫ్స్ విధించే నిర్ణయాన్ని 90రోజుల పాటు ఆపేశారు. ఈ క్రమంలో భారత్ - అమెరికా మినీ ట్రేడ్ డీల్ కుదుర్చుకునేందుకు సన్నాహాలు చేశాయి. అయితే ఎంతకూ చర్చలు ఒక కొలిక్కి రాకపోవడంతో, అసహనానికి గురైన ట్రంప్!.. బుధవారం (జులై 30న) ఇండియాపై టారిఫ్ బాంబ్ పేల్చారు. 25 శాతం అదనపు సుంకాలతో పాటు రష్యా నుంచి చమురు కొంటున్నందుకు పెనాల్టీ విధిస్తానని బెదిరింపులకు దిగారు. దీంతో భారత్ - అమెరికా వాణిజ్య సంబంధాలపై నీలినీడలు కమ్ముకున్నాయి.

ఇంతకుముందున్న అగ్రరాజ్య అధినేతలతో పోలిస్తే.. ట్రంప్ చాలా భిన్నంగా ప్రవర్తిస్తున్నారు. మాటలు, చేతలు కూడా అలాగే ఉన్నాయి. ట్రంప్ తన 'ట్రంపరి' చేష్టల వల్ల చాలా సార్లు విమర్శలు ఎదుర్కొన్నారు. ఓసారి నేనే పోప్ అయితా అంటారు, పోప్ అంత్యక్రియల్లో అందరూ నల్ల సూట్ ధరిస్తే.. ఈయన బ్లూసూట్ వేసుకొచ్చారు. ఎలాన్ మస్క్‌ను అనూహ్యంగా డోజ్ అధిపతి చేసి.. మళ్లీ ఆయనతో కయ్యానికి కాలుదువ్వారు. ఇమ్మిగ్రంట్లను బలవంతంగా స్వదేశాలకు పంపడం, వాళ్లను సైనిక విమానాల్లో స్వదేశాలకు పంపి ఆ దేశాలను రెచ్చగొట్టడం, ఉక్రెయిన్ అధినేత జెలెన్‌స్కీపై అందరిముందే అరవడం.. భారత్, పాక్ యుద్ధాన్ని తానే ఆపానని అనేక సార్లు గొప్పలు చెప్పుకోవడం.. ఒకటా రెండా.. గడిచిన ఆరు మాసాల్లోనే ఇలాంటి సంఘటనలు అనేకం ఉన్నాయి. ఇవన్నీ చూస్తుంటే.. ట్రంప్ అధ్యక్షుడిగా అమెరికాలో నియంతృత్వ పాలన కొనసాగుతోంది అన్న కొలంబియా యూనివర్సిటీ లా ప్రొఫెసర్ డేవిడ్ పోజెన్ మాటల్లో నిజం ఉందేమో అనే భావన వస్తోంది. ఈయన ప్రమాణ స్వీకారం చేశాక.. నియంతృత్వ పాలనలోకి అమెరికా జారుకుంది.. అని యూనివర్సిటీ ఆఫ్ ఒట్టావా పొలిటికల్ సైంటిస్ట్ డానియెల్ స్టాకెమర్ అన్న మాటలు సరైనవేనని అభిప్రాయం వ్యక్తమవుతోంది. అంతేకాకుండా వాణిజ్యం విషయంలో ట్రంప్ ప్రవర్తనకు కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. భారత్ విధించే టారిఫ్‌లు.. అమెరికా ఎగుమతిదారులకు అడ్డంకిగా ఉన్నాయని ట్రంప్ భావిస్తున్నారు. అందుకే భారత్‌తో ఇంతవరకు తక్కువ వాణిజ్యం చేశామని చెబుతున్నారు. ఎంతకూ చర్చలు ఓ కొలిక్కి రాకపోవడంతో.. డీల్ నెగోషియేషన్ (ఒప్పంద చర్చల వ్యూహం) టాక్టిక్‌లో భాగంగా టారిఫ్ విధిస్తానంటూ భారత్‌పై ఒత్తిడి పెంచుతున్నారు. అలా అయితే భారత్ తన మార్కెట్ మరింత తెరుస్తుందని, తక్కువ టారిఫ్‌లు విధిస్తుందని అమెరికా భావిస్తోంది. ఇక ఇండియాతో వాణిజ్య లోటు ఉండటం, చర్చలు కూడా నెమ్మదిగా సాగుతుండటంతో అసహనానికి గురైన ట్రంప్.. టారిఫ్స్ విధిస్తానంటూ ఒత్తిడి తెస్తున్నారని విశ్లేషకులు అంటున్నారు. భారత్‌పై టారిఫ్స్‌ను రష్యాకు లింక్ చేస్తూ ట్రంప్.. వ్యూహాత్మకంగా వ్యవహరించారు. రష్యాను ఒంటరిని చేయాలని అమెరికా ఎప్పటినుంచో పరితపిస్తోంది. అందుకే ఉక్రెయిన్‌తో యుద్ధాన్ని బూచిగా చూపి.. రష్యాపై ఆంక్షలతో ముప్పేట దాడి చేస్తోంది. తన పశ్చిమ స్నేహితులను కూడా రష్యాపైకి ఉసిగొల్పుతోంది. ఈ క్రమంలో భారత్.. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తూ ఆ దేశానికి అండగా నిలుస్తోంది. ఇది ట్రంప్‌నకు రుచించడం లేదు. అందుకే రష్యా నుంచి చమురు కొంటే పెనాల్టీ వేస్తానంటున్నారు.

భారత్‌కు భయపడే ఇదంతా చేస్తున్నారా?టారిఫ్స్‌ను.. భయం కంటే నెగోషియేషన్ టాక్టిక్స్‌గా, ఆవేశపూరితమైన వాణిజ్య దౌత్య వ్యూహంగా చాలా మంది నిపుణులు చూస్తున్నారు. అయితే కేవలం భారత్ మాత్రమే కాకుండా.. బ్రిక్స్ వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలతో ఏర్పడిన గ్రూప్‌లు.. ప్రపంచంపై తమ ఆధిపత్యానికి గండికొడుతాయన్న భయం అమెరికాకు ఉందని అభిప్రాయపడుతున్నారు. అందుకే తాజాగా బ్రిక్స్‌ను.. అమెరికా, డాలర్‌కు వ్యతిరేక శక్తిగా అభివర్ణించారు. అందులో భారత్ ఒకటన్న ట్రంప్.. అందుకే టారిఫ్స్ విధిస్తున్నామని చెప్పారు. డాలర్‌కు ఎదురొచ్చే ఎవరినీ వదిలిపెట్టం అన్నారు. తమతో ఉంటూనే బ్రిక్స్‌లో భారత్ సభ్యత్వం కలిగి ఉండటం, రష్యాతో స్నేహం, గ్లోబల్ సౌత్ వాయిస్‌ను ప్రపంచ వేదికలపై వినిపించడం, చైనాతో వాణిజ్యం, అమెరికాలో భారతీయుల ప్రభావం, ఉద్యోగాలు, శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారత్ సాధిస్తున్న విజయాలు.. అమెరికాను ఇబ్బందికి గురిచేస్తున్నాయనే అభిప్రాయాలు వెలువడుతున్నాయి. అయితే అమెరికా దౌత్యవేత్త, రాజకీయ శాస్త్రవేత్త హెన్రీ కిస్సింజర్ చెప్పినట్లు.. అమెరికాకు శాశ్వత శత్రువులు, శాశ్వత మిత్రులు ఉండరనే విషయం తెలిసినా.. తన ఆధిపత్యం ఎక్కడ అంతమవుతుందో అనే భయం అమెరికాను వెంటాడుతోందని చెబుతున్నారు. అందుకే ఇటీవల అమెరికా టెక్ కంపెనీలు భారతీయులను ఉద్యోగాల్లోకి తీసుకోవద్దని వివాదాస్పదమైన వ్యాఖ్యలు చేశారు ట్రంప్. ట్రంప్‌కు ఎంత ధైర్యం?వాణిజ్య ఒప్పందంపై ఇరు దేశాలకు కొన్ని అంశాల్లో భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ముఖ్యంగా వ్యవసాయం, డెయిరీ వంటి సున్నితమైన రంగాల్లో టారిఫ్‌లు తగ్గించాలని అమెరికా డిమాండ్ చేస్తోంది. అయితే చవకైన, రాయితీ ఇచ్చిన.. అమెరికా డెయిరీ, వ్యవసాయ వస్తువులను టారిఫ్ లేకుండా భారత్ మార్కెట్లోకి అనుమతి ఇస్తే.. 700 మిలియన్ల మంది ఆహార భద్రత ప్రమాదంలో పడుతుందని భారత్ ఆందోళన వ్యక్తం చేస్తోంది. డెయిరీ రంగంపై ఆధారపడి ఉన్న దాదాపు 8 కోట్ల మంది రైతు భవిష్యత్తుకు కూడా ప్రమాదం పొంచి ఉంటుందని చెబుతోంది.

# ప్రతి కార్యాలయంలో 4(1)బి వివరాలు ప్రదర్శించాలి ....

## ఆర్టిఐ కమీషనర్ పి.వి. శ్రీనివాసరావు

### పారదర్శకంగా సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయాలి

### సామాన్యుడు చేతిలో వజ్రాయుధం ఆర్టిఐ చట్టం



నేటి గదర్ న్యూస్ ,ఖమ్మం : ప్రతి కార్యాలయంలో 4(1)బి వివరాలు ప్రదర్శించాలని ఆర్టిఐ కమీషనర్ పి.వి. శ్రీనివాసరావు అన్నారు. కలెక్టరేట్ లోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి కార్యాలయాన్ని సమాచార హక్కు చట్టం కమీషనర్ పీ.వీ. శ్రీనివాసరావు శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలోని ఆర్టిఐ సంబంధిత రిజిస్టర్ లను, వచ్చిన దరఖాస్తులను, పంపిన సమాధానాలను పరిశీలించారు. అనంతరం జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో ఇంటరాక్ట్ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్టిఐ కమీషనర్ పి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంపై గత కొన్ని రోజులుగా నిర్లిప్తత ఏర్పడినట్లు భావం అందరిలో వచ్చిందని, 2 సంవత్సరాల పాటు ఆర్టిఐ కమీషనర్ నియామకం కాకపోవడంతో 17 వేల కేసులు పెండింగ్ ఉన్నాయని అన్నారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కారం చేయడంతో పాటు అధికారులలో ఉన్న నిర్లిప్తత తొలగించాలనే ఉద్దేశ్యంతో జిల్లాల్లో పర్యటన చేపట్టామని అన్నారు. మెదక్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు పర్యటించామని అన్నారు.

ఆర్టిఐ చట్టంపై జిల్లా అధికారులకు అవగాహన కల్పించామని అన్నారు. నేడు ఖమ్మం జిల్లా వైద్య, ఆరోగ్య అధికారిణి కార్యాలయాన్ని పరిశీలించడం జరిగిందన్నారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి, సహాయ ప్రజా సమాచార అధికారి, మొదటి అప్పిలేట్ అథారటి ల పేర్లు, ఫోన్ నెంబర్ లతో కూడిన బోర్డు ఏర్పాటు చేయాలని అన్నారు. 2005 పార్లమెంట్ ఆమోదించిన చట్టం ప్రకారం ప్రభుత్వ కార్యాలయంలో 4(1) బి చార్ట్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు అప్ డేట్ చేయాలని, అటువంటి అంశాలను అధికారుల దృష్టికి తీసుకొని వస్తున్నామని అన్నారు.

అధికారులు పారదర్శకంగా విధులు నిర్వహించాలని, ఎవరికి భయపడాల్సిన అవసరం లేకుండా ప్రజలు కోరిన సమాచారం నిర్ణీత సమయంలో అందించాలని అన్నారు. ఆర్టిఐ చట్టం ప్రకారం అవగాహనతో అమలు చేస్తే అక్రమాలు తగ్గిపోతాయని అన్నారు. సంతాన సాఫల్య కేంద్రాలలో జరుగుతున్న అక్రమాల గురించి ఇటీవల వార్తలు వస్తున్నాయని, సమాచార హక్కు చట్టం ప్రకారం జిల్లాలో ఎన్ని సంతాన సాఫల్య కేంద్రాలు ఉన్నాయి, వాటి రిజిస్ట్రేషన్ ప్రక్రియ, నిబంధనలు పాటిస్తున్నాయా వంటి సమాచారం ప్రజలు తెలుసుకోవచ్చని అన్నారు. ప్రజలు సమాచారం అధికంగా తెలుసుకోవడం వల్ల జరిగే మోసాల నుంచి తప్పించుకోవచ్చని అన్నారు. సామాన్యుడు చేతిలో వజ్రాయుధం ఆర్టిఐ చట్టం అని అన్నారు. జిల్లా అధికారులు సమాచార హక్కు చట్టాన్ని తప్పనిసరిగా పాటిస్తూ పారదర్శకంగా అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి గదర్ NEWS DAILY
ఆదివారం 03 - ఆగస్టు - 2025

# అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తాం

**- సన్న బియ్యం పథకంతో పేదవాడు కడుపునిండా అన్నం తింటున్నాడు**

**- నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం**






నేటి గదర్ న్యూజ్ ,పినపాక: రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు అన్నారు . శనివారం మండల పరిధిలో ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో గల జివిఆర్ ఫంక్షన్ హాల్ లో నూతన రేషన్ కార్డుల పంపిణీ, కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వానికి రెండు కళ్లలాంటావన్నారు.రేషన్ కార్డు అనేది సామాజిక భద్రత కలిగించేదని,అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందివ్వటం జరుగుతుందని, పథకం తో పేదవాడు కడుపునిండా తింటున్నాడన్నారు. ప్రభుత్వ పథకాలకు రేషన్ కార్డు ప్రామాణికం అని అన్నారు. గత ప్రభుత్వం పదేళ్ల ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని రేషన్ కార్డు కోసం దరఖాస్తులు చేసుకుంటే చెత్తబుట్టలో పడేశారన్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వాన కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులందరికి రేషన్ కార్డులు అర్హత లను బట్టి మంజూరు చేస్తున్నారన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సన్న బియ్యాన్ని పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. రైతాంగం కోసం గత ఏడాదిన్నర కాలంలో లక్ష 5 వేల కోట్ల రూపాయలను ఖర్చు చేసిందని తెలిపారు.ధరణి పేరుతో ఉన్న విధానాన్ని సవరించి భూ భారతి పేరుతో సమస్యల పరిష్కారంకు కృషి చేసినట్లు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం ద్వారా మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారని ,కోట్ల మంది మహిళలు ఇప్పటివరకు ఆర్టీసీ బస్సుల ద్వారా ప్రయాణాలు చేశారన్నారు. గృహ జ్యోతి పథకం ద్వారా నిరుపేదలకు బిల్లు కట్టే అవసరం లేకుండా ఉండడంతో వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు.25 లక్షల మంది రైతులకు 22 వేల కోట్ల రూపాయలను రుణ మాఫీ చేశామని తెలిపారు. అనంతరం నూతన రేషన్ కార్డులను, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను , కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఇందిరమ్మ ఇల్లులు తమకు రాలేదని కొంతమంది తెలపగా దరఖాస్తు చేసుకోవాలని అర్హత గల ప్రతి ఒక్క వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఇల్లులు అందించడం నిరంతర ప్రక్రియ అన్నారు. నియోజకవర్గానికి 4,000 ఇల్లు మంజూరు చేసామని తెలియజేశారు. సీఎం రేవంత్ రెడ్డి, గృహ నిర్మాణ రెవిన్యూ శాఖామంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అడిగిన వెంటనే నియోజకవర్గానికి అదనంగా 2500 ఇళ్లను అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సునీల్ కుమార్, తహసిల్దార్ గోపాలకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు, సివిల్ సప్లై డ్యూటీ శివకుమార్, ఎంఈఓ నాగయ్య, మాజీ వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కోర్స ఆనంద్, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవాని ఘనంగా నిర్వహిస్తాం

నేటి గదర్ న్యూస్ గుండాల, ప్రపంచ ఆదివాసి దినోత్సవాన్ని మండలంలో ఘనంగా నిర్వహిస్తామని రాష్ట్ర నాయకులు పునేం శ్రీను అన్నారు.ఆగస్టు 9న జరగబోయే ఆదివాసీ దినోత్సవాన్ని ఘంగా నిర్వహించాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుమదెబ్బ తీర్మానించడం జరిగిందని అన్నారు. పార్టీలకు అతీతంగా ఆదివాసీ వివిధ పార్టీ నాయకులు, మేధావులు వివిధ సంఘాల నాయకులు, ఉద్యోగులు, విద్యార్థులు, ఆశ వర్కర్స్ అంగనివాడి టీచర్స్ వివిధ గ్రామాలనుండి రైతులు మరియు యువత అధిక సంఖ్యలో పాల్గొనిసభను విజయవంతం చెయ్యాలని తుడుందెబ్బ ఆదివాసీ హక్కుల పోరాట సమితి తరపున కోరుతున్నామని అన్నారు. ఈ ఈ కార్యక్రమంలో తుడుందెబ్బ జిల్లా ప్రధాన కార్యదర్శి చింత వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు వజ్జ యర్రయ్య, గుండాల మండల అధ్యక్షులు గోవిందా నర్సింహారావు, మండల కార్యదర్శి మోకాళ్ళ మహేందర్, కోశాధికారి జవ్వాజి జోషి పాల్గొన్నారు



# విద్యారంగా సమస్యలు పరిష్కరించాలి

**బహుజన విద్యార్థుల భవిష్యత్తుని నాశనం చేస్తున్న ప్రభుత్వాల వైఖరి నశించాలి**

**బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (బి ఎస్ ఎఫ్ ఐ) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి రాజశేఖర్**




నేటి గదర్ న్యూస్,భద్రాద్రి కొత్తగూడెం: బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా బిఎస్ఎఫ్ఐ కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక భద్రాచలం అంబేద్కర్ సెంటర్ నందు విద్యారంగ సమ స్యలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని శనివారం నిరసన కార్యక్రమం నిర్వహించింది.ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు మాట్లాడుతూ... బహుజన విద్యార్థి విద్యార్థుల భావితరాల భవిష్యత్తును కాంగ్రెస్ ప్రభుత్వం అంధకారంలో నెట్టివేస్తుందని, తక్షణమే విద్యార్థులకు రావలసిన స్కాలర్షిప్లు విడుదల చేయాలని. హాస్టల్ సమస్యలను పరిష్కరించాలని. గురుకులాలకు సొంత భవనాలను నిర్మించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర కార్యదర్శి దాసరి రాజశేఖర్ మరియు జిల్లా అధ్యక్షులు సిలుముల అజయ్ పాల్గొని నూతనంగా జిల్లా కమిటీ లోకి భద్రాచలం. తుమ్మగూడెం. చర్ల. వెంకటాపురం. వాజేడు. మండలాల అధ్యక్ష ఉపాధ్యక్షులను విద్యార్థి నాయకులను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. కొత్తగా ఎన్నిక కాబడిన నాయకులకు దిశా నిర్దేశం చేస్తూ బహుజన విద్యార్థిని విద్యార్థుల అభ్యున్నతకై పాటుపడాలని సూచించారు. ఈ సందర్భంగా దాసరి రాజశేఖర్ మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రధానంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్స్ విడుదల చేయాలని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించి బహుజన సామాజిక వర్గాల పిల్లల భావితరాల భవిష్యత్తుకు పునాదులు వేయాలని కోరారు. లేనియెడల బహుజన కులాల విద్యార్థినీ విద్యార్థులు ఈ రాష్ట్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి స్థానిక సంస్థల ఎన్నికల్లో చెబుతారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నిక కాబడిన మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు మరియు జిల్లా కమిటీ వారు పాల్గొన్నారు

# ప్రపంచ ఆదివాసి దినోత్సవం గ్రామ గ్రామాన సంబరాళ్ళ జరుపాలి.

**ఆదివాసీ గిరిజన సంఘం హుకుంపేట మండలకమిటిఆగస్టు 1 నుండి 9 వరకు -- జరిగే వారోత్సవాలను విజయవంతం చేయాలి!.**

**సంఘ రాష్ట్ర కార్యదర్శి సురేంద్ర పిలుపు**



నేటి గద్దర్ అల్లూరి జిల్లా ప్రతినిధి హుకుంపేట , ప్రపంచ ఆదివాసి దినోత్సవం ఆగస్ట్9 పురస్కరించుకొని ఆదివాసి గిరిజన సంఘం పిలుపు మేరకు ఆగస్ట్ ఒకటి నుండి 9 వరకు వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. ఈ వారోత్సవాల్లో బాగంగా మండలకేంద్రంలోని గిరిజన సంఘం కార్యాలయంలో రెండవ రోజు కార్యక్రమం మండల కార్యదర్శి టి క్రిష్ణరావు అధ్యక్షతన జెండావిస్కరనా చేపట్టారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి కిల్లో సురేంద్ర మాట్లాడుతూ,ఈ ఆగస్ట్ 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం, ఆదివాసీ హక్కులు చట్టాలు రక్షణదినం కావాలన్నారు.1/70 భూబదలాయింపు నిషేధ చట్టం, పిసా చట్టాలను పటిష్టంగా అమలుకు ఆదివాసులు ఉద్యమాలకు కలసి రావాలని కోరారు.జివో నంబర్ 3 స్థానంలో ఏజెన్సీలో వందశాతం ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చెయ్యాలని,ఏజెన్సీ స్పెషల్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చెయ్యాలనీ డిమాండ్ చేశారు మెగా డీఎస్సీ నుండి ఏజెన్సీ పోస్టులు మినహాయింపు చెయ్యాలని అన్నారు వారం రోజుల పాటు గ్రామ గ్రామాన జరిగే వారోచ్చవాలు విజయవంతం చెయ్యాలని వారు పిలుపునిచ్చరూఆగస్టు 9 తేదీన ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఏజెన్సీ ప్రాంతాల్లో వంద శాతం ఉద్యోగ ఉపాధ్యాయ నియామక చట్టం చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం మండల కార్యదర్శి టీ. కృష్ణారావు,జిల్లా మహిళా సంఘం కార్యదర్శి ఎస్, హైమావతి, సీఐటీయూ మండల కన్వీనర్ ఎస్,కొండలరావు , సంఘ నాయకులు కె ఆనందకుమార్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో బాధ్యతాయుతంగా వ్యవహరించి కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి ఎమ్మెల్యే జారె



నేటి గద్దర్ న్యూస్, అశ్వారావుపేట,ఆగస్ట్, 02: అశ్వారావుపేట నియోజకవర్గం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ప్రత్యేకంగా సోషల్ మీడియా అవగాహన సదస్సు శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ స్థాయి నుంచి సోషల్ మీడియా ప్రతినిధులు పాల్గొని సోషల్ మీడియా పరిజ్ఞానాన్ని అందించారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో ఐదు మండలాలకు చెందిన గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ పార్టీకి ఇటీవల నియమితులైన సోషల్ మీడియా ఇన్‌చార్జులకు సమాజంలో జరుగుతున్న టెక్నాలజీతో పాటు కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి వేగంగా చేరవేసే సాధనంగా సోషల్ మీడియాను ఉపయోగించాల్సిన అవసరాన్ని ఎమ్మెల్యే జారె వివరించారు, ప్రజలతో నేరుగా మమేకమయ్యే వేదికగా సోషల్ మీడియా ఉండాలన్నారు పల్లెపల్లెకు పార్టీ సంక్షేమ పథకాలు చేరేలా డిజిటల్ మాధ్యమాన్ని ఉపయోగించాలని సూచించారు. యువతతో పాటు మహిళలు కూడా సోషల్ మీడియాలో చురుకుగా ఉండాలని పిలుపునిచ్చారు సామాజిక మాధ్యమాల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించాలనే స్పష్టమైన సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ముఖ్య నాయకులు మహిళా నాయకులు సోషల్ మీడియా ఇన్చార్జ్ లు తదితరులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



# పొట్ల రాములమ్మ దశ దిశ కార్యక్రమానికి హాజరైన బి ఆర్ ఎస్ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య,

నేటి గదర్ న్యూస్.చింతకాని: ఖమ్మం జిల్లా చింతకాని మండలం లచ్చగూడెం గ్రామం పొట్ల రాములమ్మ దశ దిశ కార్యక్రమానికి హాజరైన. చింతకాని మండల బి ఆర్ ఎస్ అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య.. ఈ క్రమంలో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో చింతకాని మాజీ వైస్ ఎంపీపీ గురజాల హనుమంతరావు. మాజీ రైతు సమన్వయ సమితి జిల్లా నాయకులు మంకెన రమేష్. చింతకాని సొసైటీ డైరెక్టర్ తాత ప్రసాద్. బి ఆర్ ఎస్ పార్టీ పొద్దుటూరు గ్రామ శాఖ అధ్యక్షులు పపినేని గంగారావు. తదితరులు పాల్గొన్నారు.



# ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కృషితో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

నేటి గదర్ న్యూస్, చింతకాని ప్రతినిధి. ఖమ్మం జిల్లా చింతకాని మండలం మండల పరిధిలో నేరద గ్రామం లో ఆర్థిక స్తోమత రిత్యా ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా. మధిర నియోజకవర్గ శాసనసభ్యులు తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి %ు%ఆర్థిక ప్రణాళిక విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క సిపార్స్ తో మంజూరైన సీఎం సహాయ నీది చెక్కులను. చింతకాని మండల సిపిఐ కార్యదర్శి దూసరి గోపాలరావు చేతుల మీదగా25,000/- వేల రు విలువ గల చెక్కును.మండవ బాలమ్మ. కుటుంబానికి అందజేశారు,ఈ కార్యక్రమంలో. గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంకెన నాగేశ్వరరావు. షేక్ దస్తగిరి. మట్టా పెద్దకృష్ణ.మట్టా చిన్నకృష్ణ.మట్టా సూర్యనారాయణ.మట్టా సీతారాములు. మట్టా శంకరరావు.తదితరులు ఉన్నారు.



# మాకు తిండి పెట్టండి సారు అంటూ...ఆకలితో అలమటిస్తున్న గిరిజన పాఠశాల విద్యార్థులు



నేటి గదర్ న్యూస్,దమ్మపేట: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం చీపిరిగూడెంలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో నెల రోజులుగా సరైన తిండి లేక ఆకలితో అలమటిస్తున్న విద్యార్థులు.

ఉడకని అన్నం పెడుతున్నారని, కుళ్ళిన అరటిపండ్లు ఇస్తున్నారని, భోజనం బాగాలేదని పడేస్తే తిడుతున్నారని విద్యార్థులు ఆరోపించారు.

మెనూ ప్రకారం కూడా భోజనం పెట్టడం లేదని, ఎన్నిసార్లు చెప్పినా ఎవరూ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న విద్యార్థులు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ దృష్టి సారించి విద్యార్థుల పొట్ట మారుస్తున్న వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని విద్యార్థులకు తల్లిదండ్రులు కోరుతున్నారు.

# పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



నేటి గదర్ న్యూస్,ఎర్రుపాలెం : పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. ఎర్రుపాలెం మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్, శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి ములుగుమాడు రీ సర్వే ప్రక్రియ, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల స్థితిగతులు, భూ భారతి పోర్టల్ తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు.రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులపై నోటీసులు జారీ చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వాటి పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల తహసీల్దార్ ఉషా శారద, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చేపల పెంపకం పై దృష్టి సారించాలి పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు.




నేటి గదర్ న్యూస్,అశ్వారావుపేట: చేపల పెంపకం ఒక ప్రయోజనదాయకమైన, తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం ఇచ్చే రంగంగా అభివృద్ధి చెందుతోంది అని, రైతులు, యువత, మహిళా స్వయం సహాయక బృందాలు ఈ అవకాశాన్ని వినియోగించుకొని ఆర్థికంగా ఎదగాలని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. శనివారం అశ్వారావుపేట రైతు వేదికలో నిర్వహించిన సంపూర్ణత అభియాన్ ఆకాంక్ష మేళా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ %-% ఆకాంక్ష మేళా కార్యక్రమం నీతి ఆయోగ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అమలవుతున్న ప్రాధాన్యత గల కార్యక్రమమని, దీని ప్రధాన ఉద్దేశం ఆకాంక్ష జిల్లాలలోని స్వదేశీ ఉత్పత్తుల ప్రదర్శనకు, మార్కెట్ లభ్యతకు తోడ్పడటం అని పేర్కొన్నారు. ప్రత్యేకంగా చేపల పెంపకంపై దృష్టి పెట్టాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో చిన్న చిన్న నీటి వనరులు, చెరువులు, గుంటలను సమర్థంగా వినియోగించి చేపల పెంపకం ద్వారా రైతులు ఆదాయ మార్గాలు విస్తరించుకోవచ్చని తెలిపారు. బోన్‌లెస్ చేప మాంసానికి మార్కెట్ డిమాండ్ ఎక్కువగా ఉందని, దీనివల్ల మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తారని అన్నారు.

# గురుకులాల్లో గొడ్డు కారంతో మాడిపోయిన అన్నం

## తెలంగాణలో అధ్వానంగా మారుతున్న గురుకుల పాఠశాలలు







నేటి గదర్ న్యూస్,వెబ్ డెస్క్: మహబూబాబాద్ జిల్లాలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాలలో విద్యార్థులకు గొడ్డు కారంతో మాడిపోయిన అన్నం పెడుతున్న సిబ్బంది పాఠశాల పరిసరాల్లో అపరిశుభ్రత, పిల్లలకు పెట్టే భోజనం చూసి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన మాజీ మంత్రి సత్యవతి రాథోడ్‌లిఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...శిక్షణా కేంద్రమా ? లేక శిక్షా శిబిరమా?అని మండిపడ్డారు.

మాడిపోయిన అన్నం %-% గొడ్డు కారం: గురుకులాల్లో కాంగ్రెస్ నిర్లక్ష్య పాలన మరోసారి వెలుగులోకి వచ్చినట్లు ఆమె తెలిపారు.

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం పాఠశాలల్లో అందిస్తున్న భోజన నాణ్యతపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజా ఉదంతం మహబూబాబాద్ జిల్లాలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాలలో చోటు చేసుకుందిఈ పాఠశాలలో విద్యార్థినులకు మాడిపోయిన అన్నం, నాణ్యతలేని కారం అందిస్తున్నారు. ఉదయం పూట విద్యార్థినుల కోసం వడ్డిస్తున్న అన్నంలో దుర్వాసన వచ్చేలా మాడిపోవడమే కాక, పక్కాగా ఉడికించని కారం కలిపి వడ్డిస్తున్న ఘటన వెలుగులోకి వచ్చింది. ఈ పరిస్థితులు చూసిన పలువురు విద్యార్థినులు ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్టు సమాచారం.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ తక్షణమే పాఠశాలకు చేరుకుని విద్యార్థినుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అక్కడి భోజన విధానంపై, అధికారుల నిర్లక్ష్యంపై తీవ్రంగా మండిపడ్డారు. “బాలికల భవిష్యత్తును గాలికి వదిలేస్తున్నారా? ఇది శిక్షణా కేంద్రమా లేక శిక్షా శిబిరమా?” అంటూ అధికారులను ప్రశ్నించారు.సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ, “కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక గురుకులాల్లో క్రమశిక్షణ కనుమరుగైంది. నాణ్యతా ప్రమాణాలు గాలికి వదిలేశారు. విద్యార్థినులకు సరైన ఆహారం అందకపోతే వాళ్ల ఆరోగ్యం ఎలా ఉంటుంది?” అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ ఘటనపై విద్యార్థుల తల్లిదండ్రులు, ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చర్యలు తీసుకొని బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

# రోడ్డు బాగు చేయండి సారు....!

## కంకర రాళ్లు తేలి వాహనాల ధాటికి ఆ రాళ్లు మా షాపుల్లో పడుతున్నాయి

నేటి గదర్ న్యూస్,అశ్వాపురం: అశ్వాపురం మండల కేంద్రం లోని ప్రధాన రహదారి రోడ్డు విస్తరణ మరియు సెంట్రల్ లైటింగ్ కోసం రోడ్డుకు ఇరువైపులా రోడ్డుని తొవ్వి వదిలేసిన గుత్తేదారుడు...

అసలే వర్షాకాలం వాహనాల రాకపోకలతో గుంతలు పడి, కంకర తేలిన రోడ్డుపై ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. చాలా రోజులుగా రోడ్డు మరమ్మతు దశలోనే ఉండడంతో వాహనదారులు ప్రమాదాల బారినపడుతున్నారు..తీవ్ర ఇబ్బందులు పడుతున్నా ప్రజల కోసం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు స్థానికులు శనివారం ఆందోళన చేపట్టారు. ప్రతిరోజు తీవ్ర ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో రోడ్డును వెంటనే బాగు చేయాలని డిమాండ్ చేశారు.






# 42 శాతం బీసీ బిల్లుకు అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలియజేయాలి



నేటి గదర్ న్యూస్,భద్రాద్రి కొత్తగూడెం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు కురుమెల్ల శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకటించిన ప్రకారంగా 42 శాతం రిజర్వేషన్ బీసీలకు అమలయ్యే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కు గల అధికారం 73,74 పంచాయతీరాజ్ చట్టం ప్రకారంగా బిసి బిల్లును అమలు చేసి కామారెడ్డి డిక్లరేషన్ నిలబెట్టుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు అంతేకాదు ప్రస్తుత తరుణంలో కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి పార్టీ అన్ని వేళల బీసీ ముఖ్యమంత్రిని ప్రకటిస్తున్నామని ఈ దేశానికి బీసీ ప్రధానిని చేశామని గొప్పలు చెప్పుకునే అంశాన్ని ఆపి 42 శాతం బీసీ బిల్లుకు పార్లమెంట్లో ఆమోదింపజేసి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్పించి బీసీ ప్రజల అభిమానాన్ని పొందాలని లేనిచో బీసీ సమాజం ముందు దోషులుగా చిత్రీకరించబడుతారని హెద్దావా చేశారు రాజకీయంగా పబ్బం గడుపుకోవడానికి కాంగ్రెస్,బిజెపి పార్టీలు ప్రయత్నించినా రాబోయే ఎన్నికల్లో చిత్తు చిత్తుగా ఓడిస్తామని హెచ్చరిక చేశారు.ఈ సమావేశంలో మైనార్టీ నాయకులు మహమ్మద్ ఇర్ఫాన్ పాల్గొన్నారు.